A9 NEWS TELANGANA

మన తెలుగు దిన పత్రిక ప్రజా గళం

R.NO. T/TG/2026/0111/2018/1268

హైదరాబాద్ సంపుటి : 1 సంచిక 4 శనివారం 02 మే 2026 పేజీలు :08 వెల:రూ.5/-

## జైపూర్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జైత్రయాత్ర..



4 లో..

### కొత్త సబ్ స్టేషన్ల నిర్మాణానికి

# గ్రీన్ సిగ్నల్..

## తీరనున్న కరెంటు కష్టాలు!



**మన ప్రజాగళం, హైదరాబాద్**

రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, భవిష్యత్ అవసరాలు, సాంకేతికత వినియోగం, గ్రీన్ ఎనర్జీపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. సోలార్ స్టవ్స్ వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచాలని, గ్రీన్ ఎనర్జీ దిశగా తెలంగాణను ముందుకు తీసుకెళ్లేలా చర్యలు వేగవంతం చేయాలని అధికారులకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు జారీ చేశారు.

ఎంసీహెచ్ఆర్డీలో రాష్ట్ర విద్యుత్ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, భవిష్యత్ అవసరాలు, సాంకేతికత వినియోగం, గ్రీన్ ఎనర్జీపై సీఎం స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చారు. విద్యుత్ సరఫరాలో లోపాలు ఉండకూడదని, ఆధునిక సాంకేతికతతో

మిగతా 2 లో..



## పెరగనున్న పెట్రోల్, డీజిల్ ధరలు!

**మన ప్రజాగళం, న్యూఢిల్లీ**

అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు పెరగడం, మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్తతల వల్ల భారత్ చమురు మార్కెటింగ్ కంపెనీలపై ఆర్థిక భారం పెరుగుతోంది. భారత్‌లో ఇంధన ధరల పెరుగుదలపై గత కొంతకాలంగా సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వినిపిస్తున్నాయి. వీటిలో చాలా వరకు తప్పుడు సమాచారమని తేలినప్పటికీ, తాజా పరిణామాలు మాత్రం ఆందోళన కలిగిస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు

మిగతా 2 లో..

# మైనర్ల పౌరసత్వంపై కేంద్రం కీలక నిర్ణయం..

## సిటిజన్‌షిప్ ప్రక్రియల్లో కీలక మార్పులు.. కొత్త గైడ్‌లైన్స్ ఇవే!

**మన ప్రజాగళం, న్యూఢిల్లీ**

భారత ప్రభుత్వం ఓవర్సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా (OCI) కార్డుదారులు, పౌరసత్వ ప్రక్రియల్లో కీలక మార్పులు చేస్తూ పౌరసత్వ (సవరణ) నిబంధనలు, 2026ను అమల్లోకి తెచ్చింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ గురువారం (ఏప్రిల్ 30) విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం, ఈ సవరణలు ప్రధానంగా డిజిటలైజేషన్, పారదర్శకతపై దృష్టి సారించాయి.

భారత ప్రభుత్వం ఓవర్సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా (OCI) కార్డుదారులు, పౌరసత్వ ప్రక్రియల్లో కీలక మార్పులు చేస్తూ పౌరసత్వ (సవరణ) నిబంధనలు, 2026ను అమల్లోకి తెచ్చింది. కేంద్ర




మిగతా 2 లో..

# తెలంగాణపై బీజేపీ సర్జికల్

## - ఐదు రాష్ట్రాల ఫలితాల వెంటే మోదీ జనాగ్రహ సభ !

**మన ప్రజాగళం, న్యూఢిల్లీ**

ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల అనంతరం రాష్ట్రంలో పాగా వేయడమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ తన వ్యూహాలకు పదును పెడుతోంది. ఈ క్రమంలోనే ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన ఖరారు అయింది.

తెలంగాణ రాజకీయాల్లో ప్రధాన ప్రత్యామ్నాయ శక్తిగా




మిగతా 2 లో..

### కార్మికులకు సీఎం రేవంత్

# గుడ్‌న్యూస్..

## ఈవీ బస్సులతో ఆర్టీసికి కొత్త దిశ!

**మన ప్రజాగళం, హైదరాబాద్**

మేడే సందర్భంగా ఆర్టీసీ కార్మిక సంఘాలకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్‌న్యూస్ చెప్పారు. రాష్ట్రంలో ఆర్టీసీ బలోపేతానికి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. గాజులరామారం, శంషాబాద్‌లలో బస్ టెర్మినల్స్ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. అలాగే డీజిల్ ఖర్చులు తగ్గించేందుకు 1000 ఈవీ బస్సుల కొనుగోలు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ నివాసంలో ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలతో కీలక సమావేశం



మిగతా 2 లో..

## విలేఖరులు కావలెను...

విశేష ఆదరణతో దూసుకుపోతున్న తెలుగు దినపత్రిక "మన ప్రజాగళం" పత్రికలో పనిచేయుటకు రిపోర్టర్లు, మండలల్లా వారీగా.మరియు నియెజకవర్గ ఇన్‌చార్జిలు, జిల్లా స్టాఫర్లు కావాలెను.

వివరాలకు సంప్రదించవలసిన పోన్ నెంబరు.

**9390 875876**

## మూడు గంటల పాటు స్ట్రాంగ్‌రూమ్‌లోనే గడిపిన మమతా..!

**మన ప్రజాగళం, న్యూఢిల్లీ**


పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కోల్‌కతాలోని స్ట్రాంగ్‌రూమ్‌ను సందర్శించి, ఈవీఎంల భద్రతపై సంచలన వ్యాఖ్యలు చేశారు. కోల్‌కతాలోని స్ట్రాంగ్‌రూమ్‌లో మూడు గంటలకు పైగా గడిపిన అనంతరం తీవ్రంగా హెచ్చరించారు. ఓటింగ్ యంత్రాలను లేదా లెక్కింపు ప్రక్రియను తారుమారు చేయడానికి చేసే ఏ ప్రయత్నాన్నైనా చివరిదాకా ఎదుర్కొంటామని ఆమె అన్నారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కోల్‌కతాలోని స్ట్రాంగ్‌రూమ్‌ను





మిగతా 2 లో..

## విహారయాత్రలో విషాదం..



2 లో..

మన తెలుగు దిన పత్రిక ప్రజా గళం
శనివారం 02 మే 2026

# పెరగనున్న పెట్రోల్, డీజిల్ ధరలు!




(మొదటి పేజీ తరువాయి..)

పెరగడం వల్ల దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెంచే అవకాశాన్ని ప్రభుత్వం పూర్తి తోసిపుచ్చలేదు.

అంతర్జాతీయ కారణాలు, మధ్యప్రాచ్య ఉద్రిక్తతలు

ప్రస్తుత ఇంధన సంక్షోభానికి ప్రధాన కారణం అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ పరిస్థితులు. ముఖ్యంగా మధ్య ప్రాచ్యంలో అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య నెలకున్న సైనిక ఘర్షణలు ప్రపంచ ఇంధన ప్రవాహాన్ని దెబ్బతీశాయి. హైవేలపై క్యూలకు స్వస్తి! భారత్‌లోనే తొలి బారియర్ లెస్ టోల్ ప్లాజా ప్రారంభం!ప్రపంచ ముడిచమురు వాణిజ్యంలో ఐదో వంతు వాటా కలిగిన హర్మూజ్ జలసంధి రవాణా మార్గంలో ఏర్పడిన అంతరాయాలు సరఫరా చైన్‌ను దెబ్బ తీశాయి. దీని వల్ల గత ఏడాది సగటున 70 డాలర్లుగా ఉన్న ముడిచమురు ధర ఇటీవలి కాలంలో గరిష్టంగా 126 డాలర్లకు చేరింది. ప్రస్తుతం ఇది 110 డాలర్లపైనే కొనసాగుతోంది. ఈ భారీ పెరుగుదల భారత్ చమురు కంపెనీలపై విపరీతమైన ఒత్తిడిని పెంచుతోంది. ~ాశ్రీంశీ =ఝుఃు: కోట్లు విలువ చేసే మెర్సిడెస్ బెంజ్ వి-క్లాస్ లో కార్తీక్ ఆర్యన్ షికారు.. లగ్జరీ కార్ల కలెక్షన్ లో మరో డైమండ్.. స్టైల్ కు కంఫర్ట్ తోడైతే..

చమురు కంపెనీల నష్టాలు

భారత్‌లోని ప్రభుత్వం రంగ చమురు మార్కెటింగ్? సంస్థలు ప్రస్తుతం తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. ఏప్రిల్ 2022 నుంచి దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు దాదాపు స్థిరంగా ఉన్నాయి. అంతర్జాతీయంగా ధరలు పెరిగినప్పటికీ, దేశీయంగా రిటైల్ ధరలు పెంచకపోవడంతో కంపెనీల నష్టాలు పేరుకుపోతున్నాయి.

ప్రభుత్వ అంచనాల ప్రకారం చమురు కంపెనీలు ప్రస్తుతం లీటర్ పెట్రోల్‌కు 20 రూపాయలు, లీటర్ డీజిల్‌కు దాదాపు 100 రూపాయల నష్టం చవిచూస్తున్నాయి. గతంలో ముడి చమురు ధరల తక్కువగా ఉన్నప్పుడు వచ్చిన లాభాలతో ఈ నష్టాలను కంపెనీలు సర్దుబాటు చేసేవి. కానీ ప్రస్తుతం ధరలు ఆ వ్యూహాన్ని అమలు చేయనివ్వడం లేదు.

ధరల పెరుగుదల ఎప్పుడు ఉంటుంది?

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వంటి సంస్థలు పెట్రోల్ డీజిల్, డొమెస్టిక్ ఎల్పీజీ ధరలు వెంటనే పెంచబోమని ప్రకటించినప్పటికీ, ఇతర విభాగాల్లో ఇప్పటికే ధరల బాదుడు మొదలైంది. కమర్షియల్ ఎల్పీజీ, ఇండస్ట్రీ డీజిల్, విమాన ఇంధనం ధరలు ఇప్పటికే అంతర్జాతీయ ధరలకు అనుగుణంగానే పెంచారు. మార్కెట్ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, దేశంలో రాజకీయ సమీకరణాలు, ముఖ్యంగా ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాతే పెట్రోల్, డీజిల్ ధరల సవర జరిగే అవకాశం ఉంది. అంచనాల ప్రకారం లీటర్‌కు 25 నుంచి 28 రూపాయల వరకు పెరిగే అవకాశం ఉంది.

ప్రత్యామ్నాయ మార్గాలు, ప్రభుత్వ వ్యూహం

ముడి చమురు దిగుమతులపై ఆధారపడడాన్ని తగ్గించడానికి భారత్ ప్రభుత్వం దీర్ఘకాలిక ప్రణాళికలను వేగవంతం చేస్తోంది. ఇందులో భాగంగా ఫ్లెక్స్ ఫ్యూయల్ విధానాన్ని ప్రోత్సహిస్తోంది. ఇప్పటికే 20 శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్ వినియోగాన్ని దేశవ్యాప్తంగా విజయవంతంగా అమలు చేశారు. దీన్ని ఞ20 పెట్రోల్‌గా పిలుస్తున్నారు. 85 శాతం ఇథనాల్ మిశ్రమం(ఞ85), దాదాపు స్వచ్ఛమైన ఇథనాల్(ఞ100) ఇంధనాలను అధికారికంగా ఇంధన మ్యాప్‌లో చేర్చడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ చర్యలు భవిష్యత్‌లో అంతర్జాతీయ ముడిచమురు ధరల హెచ్చుతగ్గుల నుంచి ఆర్థిక వ్యవస్థను రక్షించడానికి, విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయడానికీ సహాయపడతాయి. అంతర్జాతీయ పరిస్థితులు చక్కబడకపోతే, సామాన్య ప్రజలు ఇంధన ధరల భారాన్ని మోయక తప్పని స్థితి కనిపిస్తోంది. ప్రభుత్వ నిర్ణయం, అంతర్జాతీయ ముడిచమురు మార్కెట్ కదలికలపైనే రాబోయే రోజుల్లో ధరల భవిష్యత్‌పై ఆధారపడి ఉంది.

# తెలంగాణపై బీజేపీ సర్జికల్ స్ట్రైక్




(మొదటి పేజీ తరువాయి..)

ఎదగాలని బీజేపీ కృతనిశ్చయంతో ఉంది. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ సానుకూల ఫలితాలను ఆశిస్తోంది. ఈ ఫలితాలు వెలువడిన వారం రోజుల్లోనే ప్రధాని నరేంద్ర మోదీని రంగంలోకి దించి, తెలంగాణలో రాజకీయ ప్రకంపనలు సృష్టించాలని అధిష్టానం ప్రణాళిక సిద్ధం చేసింది. ఈ పర్యటనలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు జనాగ్రహ సభను కూడా ఖరారు చేసింది. రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్న ప్రజల అసంతృప్తిని తమకు అనుకూలంగా మార్చుకోవాలని పార్టీ భావిస్తోంది.

బెంగాల్‌లో గెలిస్తే ఆగరు!

ముఖ్యంగా పశ్చిమ బెంగాల్ ఫలితాలపై బీజేపీ భారీ ఆశలు పెట్టుకుంది. ఒకవేళ బెంగాల్ గడ్డపై కాషాయ జెండా ఎగిరితే, ఆ ఉత్సాహం తెలంగాణ బీజేపీ నేతల్లో రెట్టింపు కానుంది. బెంగాల్ విజయం ఇక్కడి కేడర్‌లో కొత్త రక్తం నింపుతుందని, ఆ ఊపుతోనే మిషన్ తెలంగాణ ను వేగవంతం చేయవచ్చని అమిత్ షా వంటి అగ్రనేతలు భావిస్తున్నారు. బెంగాల్ వంటి బలమైన ప్రాంతీయ శక్తి ఉన్న రాష్ట్రంలోనే గెలవగలిగితే, తెలంగాణలో కేసీఆర్ మార్కు రాజకీయాలను ఎదుర్కోవడం కష్టం కాదనే సంకేతాలను మోదీ సభ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లనున్నారు.

జనాగ్రహసభకు భారీగా జన సమీకరణ

ప్రధాని మోదీ నిర్వహించబోయే జనాగ్రహ సభ కేవలం ఒక సాధారణ బహిరంగ సభ మాత్రమే కాదు. కాంగ్రెస్ ప్రస్తుతం ఎదుర్కొంటున్న అంతర్గత సంక్షోభం, బీఆర్ఎస్‌లో వినిపిస్తున్న అసమ్మతి స్వరాలను తమ వైపు తిప్పుకోవడానికి ఇదొక వేదిక కానుంది. తెలంగాణలో బీఆర్ఎస్‌కు అసలైన ప్రత్యామ్నాయం బీజేపీనే అనే బలమైన ముద్రను వేయడానికి మోదీ ఈ వేదికపై నుంచి కీలక ప్రకటనలు చేసే అవకాశం ఉంది. ఈ సభ ద్వారా అటు అధికార పక్షాన్ని, ఇటు కాంగ్రెస్‌ను ఏకకాలంలో ఇరకాటంలోకి నెట్టాలన్నది కాషాయ వ్యూహం. తెలంగాణ బీజేపీ నేతలు సైతం ఈ పర్యటనపై భారీ ఆశలు పెట్టుకున్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే మోదీ రాకతో రాష్ట్రవ్యాప్తంగా భారీ చేరికలకు ప్లాన్ చేస్తున్నారు. ఇతర పార్టీల్లోని అసంతృప్త నేతలకు బీజేపీలో చేరడానికి మోదీ సభ ఒక ముహూర్తంగా మారుతుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

గేరు మార్చుతున్న బీజేపీ

బెంగాల్ ఫలితాలు అనుకూలంగా వస్తే, తెలంగాణలో బీజేపీ నేతల దూకుడుకు అడ్డుకట్ట వేయడం ఎవరికీ సాధ్యం కాదన్న భావన రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది. బీజేపీ తన రెండో గేరును మార్చి వేగంగా ముందుకు దూసుకెళ్లడానికి సిద్ధమైంది. ఐదు రాష్ట్రాల ఫలితాలు ఇచ్చే బూస్ట్‌తో మోదీ జనాగ్రహం ద్వారా తెలంగాణలో రాజకీయ సమీకరణాలను మార్చేయాలని చూస్తోంది. ఈ పర్యటన తర్వాత రాష్ట్ర రాజకీయాలు కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ అన్నట్లుగా మారుతాయా లేదా అన్నది మే మొదటి వారంలో తేలనుంది.

# మూడు గంటల పాటు స్ట్రాంగ్‌రూమ్‌లోనే గడిపిన మమతా..!



(మొదటి పేజీ తరువాయి..)

సందర్శించి, ఈవీఎంల భద్రతపై సంచలన వ్యాఖ్యలు చేశారు. కోల్‌కతాలోని స్ట్రాంగ్‌రూమ్‌లో మూడు గంటలకు పైగా గడిపిన అనంతరం తీవ్రంగా హెచ్చరించారు. ఓటింగ్ యంత్రాలను లేదా లెక్కింపు ప్రక్రియను తారుమారు చేయడానికి చేసే ఏ ప్రయత్నాన్నైనా చివరిదాకా ఎదుర్కొంటామని ఆమె అన్నారు. మే 4వ తేదీన జరగనున్న ఓట్ల లెక్కింపునకు ముందు, ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ ఆమె రాజకీయ దుమారం రేపారు.

దక్షిణ కోల్‌కతాలోని సఖావత్ మెమోరియల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్‌లో మమతా బెనర్జీ సుమారు మూడు గంటలకు పైగా గడిపారు. భవానీపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన ఈవీఎంలు, బ్యాలెట్ పత్రాలను ఇక్కడ భద్రపరిచారు. సీసీటీవీ ఫుటేజీలో కొన్ని అనుమానాస్పద దృశ్యాలను చూసిన తర్వాతే తాను స్వయంగా రంగంలోకి దిగాలని నిర్ణయించుకున్నట్లు ఆమె వెల్లడించారు. మొదట అధికారులు ఆమెను లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నప్పటికీ, అభ్యర్థిగా తనకున్న హక్కులను గుర్తుచేసి ఆమె లోపలికి వెళ్లారు. "ఎన్నికల నిబంధనల ప్రకారం అభ్యర్థులకు, వారి ప్రతినిధులకు మాత్రమే అనుమతి ఉంటుంది. కానీ ఇక్కడ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు," అని ఆమె మండిపడ్డారు.

స్ట్రాంగ్‌రూమ్ నుంచి బయటకు వచ్చిన అనంతరం మమత మీడియాతో మాట్లాడుతూ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఈవీఎంలను దొంగిలించడానికి లేదా లెక్కింపులో తారుమారు చేయడానికి ప్రయత్నిస్తే ఊరుకోబోమని, అవసరమైతే ప్రాణాలొడ్డి పోరాడతామని స్పష్టం చేశారు. చాలా చోట్ల ఈవీఎంల నిర్వహణలో లోపాలు ఉన్నాయని, టీవీల్లో వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. తమ పార్టీ ప్రతినిధిని అరెస్టు చేయడం ద్వారా ఎన్నికల యంత్రాంగం పక్షపాతంగా వ్యవహరిస్తోందని మమతా ఆరోపించారు.

# కొత్త సబ్ స్టేషన్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్..

(మొదటి పేజీ తరువాయి..)

ఆదేశించారు. ముఖ్యంగా ఏఐ టెక్నాలజీ వినియోగం ద్వారా విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత సమర్థంగా నిర్వహించాలని సూచించారు.

రైతు డిస్కం అంశంపై ఉద్యోగులు, సిబ్బందిలో ఉన్న అపోహలను వెంటనే తొలగించాలని అధికారులకు స్పష్టం చేశారు. విద్యుత్ రంగంలో మార్పులు తీసుకురావడంలో ఉద్యోగుల సహకారం కీలకమని తెలిపారు. ట్రాన్స్ఫార్మర్లపై ఓవర్ లోడ్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. అలాగే రాష్ట్రంలో అభివృద్ధి వేగం పెరుగుతున్న నేపథ్యంలో కొత్త సబ్ స్టేషన్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సూచించారు. హైస్పీడ్ రైల్ కారిడార్లు, ట్రిపుల్ ఆర్, కొత్త పారిశ్రామిక వాడల వల్ల విద్యుత్ అవసరాలు పెరుగుతున్నాయని, అందుకు తగిన విధంగా మౌలిక సదుపాయాలు సిద్ధం చేయాలని చెప్పారు. గ్రీన్ ఎనర్జీ పాలసీ అమలులో వేగం పెంచాలని, దరఖాస్తు చేసిన వారికి ప్రాధాన్యంగా అనుమతులు ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. భారీ డేటా సెంటర్లకు అవసరమైన విద్యుత్ అనుమతులు వెంటనే ఇవ్వాలని కూడా ఆదేశించారు. సోలార్ ఎనర్జీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు సోలార్ పవర్ వినియోగంపై అవగాహన కల్పించాలని, సబ్ స్టేషన్ల పక్కనే సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. పైలట్ ప్రాజెక్ట్ కింద రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాల్లో 18 సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. హైదరాబాద్‌ను మినహాయించి ప్రతి జిల్లాకు రెండు చొప్పున ఈ ప్రాజెక్టులు చేపట్టాలని ఆదేశించారు. దీనికి నోడల్ అధికారులను నియమించాలని స్పష్టం చేశారు.

# మైనర్ల పౌరసత్వంపై కేంద్రం కీలక నిర్ణయం..

(మొదటి పేజీ తరువాయి..)

ఈ సవరణలు ప్రధానంగా డిజిటలైజేషన్, పారదర్శకతపై దృష్టి సారించాయి. కొత్త నిబంధనల ప్రకారం, (OCI) నమోదు, కార్డును వదులుకునే ప్రక్రియ ఇకపై పూర్తిగా ఆన్‌లైన్ పోర్టల్ ద్వారానే జరుగుతుంది. దీనివల్ల డూప్లికేట్ పత్రాలను సమర్పించాల్సిన అవసరం తొలగిపోయింది. ప్రభుత్వం ,-OCI (e-OCI) వ్యవస్థను ప్రవేశపెట్టింది, దీని ద్వారా దరఖాస్తుదారులు డిజిటల్ పత్రాన్ని పొందవచ్చు లేదా అవసరమైతే ఫిజికల్ కార్డును తీసుకోవచ్చు. ఒకవేళ ఎవరైనా ాజ× ని వదులుకుంటే, వారు తమ ఒరిజినల్ కార్డును సమీపంలోని భారతీయ మిషన్ లేదా ఫారిన్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (FRRO)కి సమర్పించాల్సి ఉంటుంది. పిల్లలకు సంబంధించిన పౌరసత్వ దరఖాస్తుల విషయంలో ప్రభుత్వం ఒక కఠినమైన నిబంధనను చేర్చింది. "మైనర్ పిల్లలు ఏ ఇతర దేశపు పాస్‌పోర్ట్‌తో పాటు ఏకకాలంలో భారతీయ పాస్‌పోర్ట్‌ను కలిగి ఉండకూడదు." ఇది పౌరసత్వ విషయంలో ఉన్న ద్వంద్వ పాస్‌పోర్ట్ గందరగోళాన్ని నివారిస్తుంది. ఒకవేళ ప్రభుత్వం ాజ× హోదాను రద్దు చేస్తే, కార్డును తిరిగి ఇవ్వడం తప్పనిసరి. కార్డు అప్పగించకపోయినా, డిజిటల్ రికార్డుల్లో ప్రభుత్వం దానిని రద్దు చేసే అధికారం కలిగి ఉంటుంది. అయితే, దరఖాస్తు తిరస్కరణకు గురైన వారికి ఊరటనిస్తూ, ఆ నిర్ణయాన్ని సవాలు చేసే హక్కును కల్పించారు. ఇటువంటి కేసులను ఇప్పుడు నిర్ణయం తీసుకున్న అధికారి కంటే ఒక స్థాయి పైనున్న అధికారి సమీక్షిస్తారు.

1955 పౌరసత్వ చట్టానికి సవరణ చేస్తూ 2005లో OCI పథకాన్ని ప్రారంభించారు. భారత సంతతికి చెందిన విదేశీయులకు ఇది భారతదేశంతో శాశ్వత సంబంధాన్ని కల్పిస్తుంది. అయితే, పాకిస్తాన్ లేదా బంగ్లాదేశ్ పౌరసత్వ నేపథ్యం ఉన్న వారికి ఈ పథకం వర్తించదు. తాజా సవరణలు ప్రవాస భారతీయులకు సేవలను మరింత వేగవంతం మరియు సులభతరం చేయనున్నాయి.

# కార్మికులకు సీఎం రేవంత్ గుడ్‌న్యూస్..

(మొదటి పేజీ తరువాయి..)

పరిష్కారానికి సీఎం చొరవ చూపినందుకు కార్మిక సంఘాల నేతలు కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ అభివృద్ధి, సేవల మెరుగుదలకు కార్మికులు ముందుకు రావడాన్ని సీఎం అభినందించారు. ప్రభుత్వం-కార్మికులు వేర్వేరు కాదని, అందరం కలిసే ప్రభుత్వమని స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికుల పోరాటాల్లో తాము ఎప్పుడూ అండగా ఉన్నామని తెలిపారు. ఆర్టీసీని బలోపేతం చేయడానికి కీలక నిర్ణయాలు తీసుకున్నామని సీఎం వెల్లడించారు. గాజులరామారంలో 100 ఎకరాల్లో బస్ టెర్మినల్, శంషాబాద్‌లో 150 ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి టెర్మినల్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. 1000 ఈవీ బస్సులు కొనుగోలు చేసి మెట్రోతో అనుసంధానం చేయాలని నిర్ణయించారు. మినీ బస్సుల కొనుగోలు కూడా చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం డీజిల్‌పై సంవత్సరానికి సుమారు రూ. 2000 కోట్ల ఖర్చు అవుతుందని, దీన్ని తగ్గించేందుకు ఈవీ బస్సులే పరిష్కారం అని సీఎం పేర్కొన్నారు. ఆదాయం పెరగాలంటే ఖర్చు తగ్గించుకోవాల్సిందేనని, ఇందుకు పక్కా ప్రణాళిక అవసరమన్నారు. ఆర్టీసీలో ఉన్న బకాయిలు తమ హయాంలో వచ్చినవి కావని, అయినా వాటిని క్లియర్ చేయడానికి కృషి చేస్తున్నామని సీఎం తెలిపారు. పెండింగ్ కారుణ్య నియామకాలను ప్రారంభించామని, ఉద్యోగుల బకాయిల చెల్లింపులో భాగంగా ఇప్పటికే రూ.1000 కోట్లు విడుదల చేసినట్లు చెప్పారు.

యూనియన్లు, విలీనం వంటి అంశాలపై కార్మిక సంఘాలే చర్చించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. పీఆర్సీ వంటి ఆర్థిక అంశాలపై ప్రభుత్వం సమగ్రంగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. ఆర్టీసీ సంస్థ దేశంలోనే గొప్ప సంస్థగా నిలవడానికి కార్మికుల పాత్ర కీలకమని సీఎం కొనియాడారు. సంస్థ బలోపేతానికి కార్మికులు సహకరించాలని, రాజకీయ ప్రభావానికి లోనైతే సంస్థకు నష్టం జరుగుతుందని హెచ్చరించారు.

మహాలక్ష్మీ పథకం ద్వారా ఇప్పటికే రూ.8000 కోట్ల మద్దతు ఇచ్చామని, సంస్థ నిలదొక్కుకోవడం కార్మికుల చేతుల్లోనే ఉందని సీఎం స్పష్టం చేశారు. డ్రైవర్లను తగ్గించే ఆలోచన లేదని, సంస్థకు నష్టం కలిగించే చర్యలు చేపట్టొద్దని సూచించారు.

ఈ సందర్భంగా కార్మిక సంఘాలు 3 రోజుల సమ్మె కాలానికి వేతనాలు చెల్లించాలని, కేసులు ఎత్తివేయాలని సీఎం ను కోరాయి. దీనికి సానుకూలంగా స్పందించిన సీఎం, వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు అధికారులను ఆదేశించారు. ఆర్టీసీ సమస్యలను 100 శాతం పరిష్కరిస్తామని, కార్మికుల హక్కులను ప్రభుత్వం కాపాడుతుందని సీఎం భరోసా ఇచ్చారు.

# విహారయాత్రలో విషాదం..

(మొదటి పేజీ తరువాయి..)

మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. గురువారం (ఏప్రిల్ 30) సాయంత్రం బర్గి డ్యామ్‌లో పర్యాటకులతో వెళ్తున్న ఎంపీ టూరిజం క్రూయిజ్ షిప్ అకస్మాత్తుగా మునిగిపోయింది. ఈ ప్రమాద సమయంలో క్రూయిజ్‌లో 29 మంది పర్యాటకులు, ఇద్దరు సిబ్బంది ఉన్నట్లు సమాచారం. ఇప్పటివరకు నలుగురు మరణించగా, 15 మందిని రక్షించారు. మరో 11 మంది గల్లంతయ్యారు.

మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. గురువారం (ఏప్రిల్ 30) సాయంత్రం బర్గి డ్యామ్‌లో పర్యాటకులతో వెళ్తున్న ఎంపీ టూరిజం క్రూయిజ్ షిప్ అకస్మాత్తుగా మునిగిపోయింది. ఈ ప్రమాద సమయంలో క్రూయిజ్‌లో 29 మంది పర్యాటకులు, ఇద్దరు సిబ్బంది ఉన్నట్లు సమాచారం. ఇప్పటివరకు ఆరుగురు మరణించగా, 15 మందిని రక్షించారు. మరో 11 మంది గల్లంతయ్యారు.

ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్ మున్సిపల్ సిబ్బంది రంగంలోకి దిగారు. పీడబ్ల్యూడీ మంత్రి రాకేష్ సింగ్, మంత్రి ధర్మేంద్ర సింగ్ లోధి, స్థానిక ఎమ్మెల్యేలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. గల్లంతైన వారి కోసం హైదరాబాద్ నుండి ఆర్మీ హెలికాప్టర్‌ను రప్పించారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ స్పందించారు. ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్న మంత్రి రాకేష్ సింగ్ తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ. 4 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ముఖ్యమంత్రి, క్షతగాత్రులను మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. కాగా ఎన్డీఆర్ఎఫ్ (చీణ=ఖీ) బృందాలు కూడా గాలింపు చర్యల్లో పాల్గొంటున్నాయి. ఈ ప్రమాదంలో బీహార్‌కు చెందిన కూలీలు చూపిన సాహసం ఎందరినో ఆకట్టుకుంది. అక్కడ నిర్మాణ పనుల్లో ఉన్న కరణ్ సింగ్ అతని బృందం వెంటనే స్పందించి, లైఫ్ జాకెట్లు, ట్యూబుల సాయంతో సుమారు 14 మందిని రక్షించారు. గాలి వాన బీభత్సంగా ఉన్నప్పటికీ, ప్రాణాలకు తెగించి బాధితులను ఒడ్డుకు చేర్చారు. ఖమారియా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ఉద్యోగి కామరాజ్ ఆర్య తన 22 మంది కుటుంబ సభ్యులతో కలిసి విహారయాత్రకు వచ్చారు. ఈ ప్రమాదంలో అతని ఒక కుమారుడు సురక్షితంగా బయటపడగా, కామరాజ్, అతని భార్య, మరో కుమారుడు గల్లంతయ్యారు. కర్ణాటకకు చెందిన వీరి కుటుంబంలో ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది.

సమయానికి బలమైన తుఫాను రావడం, అలలు ఎగిసిపడటమే ప్రాథమిక కారణమని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ప్రస్తుతం జేసీబీలు, గ్యాస్ కట్టర్ల సాయంతో మునిగిపోయిన క్రూయిజ్‌ను బయటకు తీసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. చీకటి, వర్షం కారణంగా సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. సమగ్ర దర్యాప్తు తర్వాతే అసలు కారణాలు వెల్లడికానున్నాయి.



మన తెలుగు దిన పత్రిక ప్రజా గళం

శనివారం 02 మే 2026

# యువతలో సరికొత్త మార్పు..



## అలాంటి పెళ్లికే ఓటు..

సాధారణంగా పెళ్లి జీవితంలో ఒక్కసారి మాత్రమే చేసుకుంటాం . కాబట్టి చాలా హుందాగా.. లగ్జరీగా వివాహం చేసుకోవాలని చాలామంది కలలు కంటారు.సాధారణంగా పెళ్లి జీవితంలో ఒక్కసారి మాత్రమే చేసుకుంటాం . కాబట్టి చాలా హుందాగా.. లగ్జరీగా వివాహం చేసుకోవాలని చాలామంది కలలు కంటారు. అలా పెళ్లి అంటే మూడు ముళ్లు.. ఏడడుగులు.. 2 మనసుల కలయిక.. పెళ్లి అంటే భాజా భజంత్రీలు.. బంధుమిత్రులు.. మామిడి తోరణాలు.. పిల్లల అల్లర్లు.. బావ మరదళ్ల సరదాలు.. పసందైన పిండి వంటలు.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో మరెన్నో.. ఒకప్పుడు ఐదు రోజుల పాటు జరిగే ఈ పెళ్లిళ్లు ఇప్పుడు లక్షలు కాదు కోట్ల రూపాయలను ఖర్చుపెట్టి మరి రెండు రోజుల్లోనే పెళ్లి తంతును పూర్తి చేస్తున్నారు. తల్లిదండ్రులు జీవితకాలం సంపాదించిన డబ్బును పెళ్లి పేరిట ఇలా వృధాగా ఒకటి, రెండు రోజుల్లో ఖర్చు చేయడం నిజంగా బాధాకరం అనే చెప్పాలి. అయితే ఇలా చేస్తేనే పెళ్లి అంటారా.. సింపుల్గా వివాహం చేసుకుంటే అది పెళ్లి కాదా.. ఇలాంటి పద్ధతులకు స్వస్తి పలకాలి అని ఈతరం యువత కంకణం కట్టుకుందేమో అనిపిస్తుంది. తాజాగా కొంతమంది యువత తమ పెళ్లి సందర్భంగా చేసిన పనులు చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. లక్షల రూపాయలను వృధాగా ఖర్చు చేసి.. పెళ్లి చేసుకోవడం కంటే ఆ డబ్బులు ఇతరులకు ఉపయోగించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడం ఉత్తమం అని నిరూపిస్తున్నారు. మరి అసలు విషయం ఏమిటో ఇప్పుడు చూద్దాం. ఈమధ్య కాలంలో ఆదర్శ వివాహానికి యువత ఎక్కువగా ఓటు వేస్తున్నారు. అందులో భాగంగానే వివాహానికి ఖర్చు చేయాలనుకున్న డబ్బును తిరిగి సమాజానికి సేవగా ఇస్తున్నారు. ఇటీవల కేరళలోని ఇడుక్కి అనే ప్రాంతానికి చెందిన కలేష్ కుమార్ , సుజిత దంపతులు ఇలాగే తమ వివాహానికి వచ్చిన బహుమతులను వయనాడ్ కొండ చరియలు విరిగిపడిన ఘటన బాధితులకు సహాయంగా అందించారు. బబ్లు చౌదరి, భూమిక పాండే వెధర్భా ప్రాంతానికి చెందిన పేద రైతులు, వితంతు వివాహాలకు అయ్యే ఖర్చును తామే స్వయంగా భరిస్తున్నారు.పోలీస్ దంపతులైన మనోజ్ పాటిల్, సరితా లేఖర్ కూడా తమ వివాహానికి ఎటువంటి ఖర్చు చేయకుండా ఆ డబ్బును తమ గ్రామ ఉన్నత పాఠశాల, పబ్లిక్ లైబ్రరీకి విరాళాలు ఇచ్చారు. ఇక్కడ ఒక జంట వినూత్నంగా ఆలోచించి పేద పిల్లల చదువులకు కావాల్సిన డబ్బులు సమకూర్చారు. కాన్పూర్ లోని అమిత్, దీక్ష యాదవ్ వివాహ బంధంలోకి అడుగుపెట్టిన సందర్భంగా 11 మంది అనాధ పిల్లలను దత్తత తీసుకొని వారి చదువులకు అయ్యే పూర్తి ఖర్చులను తామే భరిస్తామని నిర్ణయించుకున్నారు. మరోవైపు ఐఆర్ఎస్ అధికారులైన చందన్ కుమార్, కృష్ణమూర్తిలు విభిన్నంగా తమ ఇంట్లోని పూజ గదిలోనే పెళ్లి చేసుకొని.. పెళ్లికి అవ్వాల్సిన ఖర్చు మొత్తాన్ని 20 మంది పిల్లలు చదువు కోసం కేటాయించారు. ఇలా ఎంతోమంది యువత.. సమాజంలో మార్పు కోసం పాటుపడుతూ జీవితంలో అత్యంత ఘనంగా జరుపుకోవాల్సిన వేడుకలను సింపుల్గా జరుపుకుంటూ.. వాటి ద్వారా మిగిలిన డబ్బును సమాజ శ్రేయస్సుకు ఉపయోగిస్తున్నారు. ఇక వారు అలా చేస్తున్నారు . వీరు ఇలా చేస్తున్నారు అని మనం ఎక్కడో పేపర్లో చదవడం కంటే మనలో కూడా ఇలాంటి మార్పు వస్తే సమాజం ఇంకా మెరుగు పడుతుంది అని చెప్పవచ్చు.. ఏది ఏమైనా రెండు చేతులు కలిస్తేనే చప్పట్లు.. కాబట్టి ప్రతి ఒక్కరూ ముందడుగు వేస్తేనే సమాజం బాగుపడుతుంది అనడంలో సందేహం లేదు

# సోషల్ మీడియాలో మునిగి తేలుతున్న మనోళ్లు..




## వారానిక అన్ని గంటలా?

మనోళ్ల జీవనశైలి ఎంతలా మారిందన్న దానికి నిలువెత్తు నిదర్శనంగా మారింది తాజాగా విడుదలైన రిపోర్టు.మనోళ్ల జీవనశైలి ఎంతలా మారిందన్న దానికి నిలువెత్తు నిదర్శనంగా మారింది తాజాగా విడుదలైన రిపోర్టు. అందివచ్చిన సాంకేతికను అందిబుచ్చుకోవటం బాగానే ఉన్నా.. దాని మత్తులో కూరుకుపోతున్న షాకింగ్ నిజం కలవరపాటుకు గురి చేసేలా మారింది. మీడియాను కొంతకాలం క్రితం డామినేట్ చేసిన సోషల్ మీడియా.. ఇప్పుడు భారతీయుల్ని అంతకంతకూ తన వశం చేసుకున్నట్లుగా చెబుతున్నారు. అంతకంతకూ పెరుగుతున్న దీనికి బానిసలు మాదిరి మారుతున్నట్లుగా రిపోర్టులు స్పష్టం చేస్తున్నాయి. ూశ్రీంశీ =ఝుస – జిగ్ జాగ్ కెరీర్ పై యువత ఆసక్తి.. అసలు ఏంటి మ్యాటర్? ూఃజవతీఅంవఎవత్ రోజు మొత్తంలో ఒక్క సోషల్ మీడియా కోసం భారతీయులు కేటాయిస్తున్న సమయం అక్షరాల 194 నిమిషాలు.. అంటే.. మూడుగంటలకు మించి అన్న మాట. ఇంత భారీగా మరే దేశంలోనే ఇంత పెద్ద ఎత్తున సోషల్ మీడియాకు కనెక్టు అయిపోతున్నది లేదని పేర్కొంటున్నారు. తాజా నివేదిక ప్రకారం సగటు భారతీయులు ఆన్ లైన్ గేమ్ ల కోసం 46 నిమిషాలు.. ఓటీటీ ప్లాట్ ఫామ్ లకు 44 నిమిషాలు కేటాయిస్తున్నట్లు చెబుతున్నారు. వీరు వినియోగిస్తున్న డేటా 2.06 మిలియన్లుగా వెల్లడైంది. ఆసక్తికరమైన విషయం ఏమంటే.. మొత్తం సోషల్ మీడియా కోసం వినియోగిస్తున్న సమయంలో వంద శాతం మొబైల్ ఫోన్ లేదంటే టాబ్లెట్ల ద్వారానే జరిగినట్లుగా పేర్కొన్నారు. ూశ్రీంశీ =ఝుస – భారత్‌లో రాష్ట్రాల సగటు ఆయుష్షు.. తెలుగు రాష్ట్రాల సంగతేంటి? ఓటీటీ కంటెంట్ కోసం మాత్రం గణాంకాలు కాస్త భిన్నంగా ఉన్నాయి. 68 శాతంమంది స్మార్ట్ ఫోన్లు లేదంటే టాబ్లెట్లు.. 4 శాతం మంది మాత్రం ల్యాప్ టాప్ లు.. పర్సనల్ కంప్యూటర్లు వాడగా.. 28 శాతం మంది మాత్రమే టీవీ లేదంటే హోం థియేటర్ ను వినియోగించటం గమనార్హం. మొత్తంగా వారానికి 22 గంటల పాటు సోషల్ మీడియాతో ఎంగేజ్ అయినట్లుగా పేర్కొన్నారు. నివేదికలో వాట్సాప్ కు ఎంత టైం వెచ్చిస్తున్నారన్నది పేర్కొనలేదు. దీంతో.. సోషల్ మీడియాకు ఖర్చు చేసే సమయానికి వాట్సాప్.. టెలిగ్రామ్ లాంటవి కలుపుకుంటే మరింత సమయాన్ని గడుపుతున్నట్లుగా తేలుతుంది. ఇదంతా చూస్తే.. స్మార్ట్ ఫోన్ వినియోగించే విషయంలో మనోళ్లు ఎంత క్రేజీగా తయారయ్యారో అర్థమవుతుంది. సోషల్ మీడియాలో గంటల తరబడి సమాయాన్ని కేటాయిస్తున్న వారిలో అత్యధికులు.. ఉచితంగానే సేవల్ని పొందుతున్నారు. ఒకవేళ.. సోషల్ మీడియా ఫ్లాట్ ఫాం వినియోగం మీద ధరల బాదుడుకు తెరతీస్తే మాత్రం వీటి వినియోగం తగ్గుముఖం పట్టే వీలుందంటున్నారు. జీఎస్టీతో బాదేసే మోడీ సర్కారు.. వీటి ధరల్ని పెంచేయటం ద్వారా.. ఉత్పాదకతను పెంచే వీలుంది. అయినా.. అంతటి తీవ్రమైన నిర్ణయాన్ని కేంద్రం తీసుకునే అవకాశం ఉందంటారా? కాలానికి కామా లేదు...ప్రేమా లేదు ! లక్ష జీతం ఉన్నా సేవింగ్స్ సున్నా.. బెంగళూరులో ఎందుకిలా..! అంగు ఆర్భాటాలు వద్దు.. ఫ్యూచరే ముఖ్యం!


# ఆన్ సెట్స్ తిండిలో కొత్త మలుపులు



చికెన్ ధమ్ బిరియాని, మటన్ బిరియాని, పావు బాజీలు తినే రోజులు పోయాయి. ఇప్పుడంతా హెల్త్ ఫుడ్ కి అలవాటు పడిపోతున్నారు. వైట్ రైస్ పూర్తిగా మానేస్తున్నారు. ఆయిల్ ఫుడ్స్ కి టాటా చెప్పేస్తున్నారు. అప్పనంగా దొరికేదే కదా అని ఏది పడితే అది తినేయడం లేదు. వాటి స్థానంలో పరిమిత ఆహారం పేరుతో చపాతీలు, బ్రౌన్ రైస్ వంటి ఆరోగ్యకర ఆహార విధానాన్ని అనుసరించే రోజులు వచ్చేశాయి. మోడ్రన్ లైఫ్ స్టయిల్ లో ఇదో కొత్త ట్రెండ్. కాస్త కాసుల గళగళలు ఉన్న చోటల్లా ఈ కొత్త ఆహారపు అలవాట్లు పురుడు పోసుకుంటున్నాయి. ఈ ట్రెండ్ ఇప్పుడు ఫిలింసర్కిల్స్ లోకి కూడా వచ్చి చేరింది. కార్మికుల స్థాయిలో ఆహారాన్ని ఎంపిక చేసుకునేంతటి అవకాశం లేదు కానీ, చిత్రయూనిట్ లో కీలకమైన డైరెక్షన్ డిపార్ట్‌ంట్, కెమెరా, స్టార్ల వరకూ అయితే కావాల్సిన తిండిని ఎంపిక చేసుకునే ఫ్లెక్సిబిలిటీ ఉంది. లంచ్ బ్రేక్ లో మామూలు బిరియానీల స్థానంలో బ్రౌన్ రైస్ ని ప్రిఫర్ చేస్తున్నారు. అలాగే నాన్ వెజిటేరియన్ లో గ్రిల్డ్ ఫిష్ కి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారు. వీటివల్ల ఆరోగ్యం చెక్కు చెదరదు. ఇతరత్రా తిండి పదార్థాల వల్ల ఆరోగ్యానికి కచ్చితంగా ముప్పు వాటిల్లుతోంది. భారతదేశపు పురుషుల జీవితం ఇంత కఠినమా.. ఆశ్చర్యపరుస్తున్న నగ్నసత్యం! స్పెర్మ్ క్వాలిటీ పై ఆసక్తికర రిపోర్ట్: వేసవి అపోహలకే చెక్! డిప్రెషన్ – ప్రాణాలు తీస్తుంది టీవీ చూస్తూ సెల్ ఫోన్ స్క్రోల్ చేస్తున్నారా .. అయితే ఇది చదవండి 30 ఏళ్ల తర్వాత జీవితాన్ని సంతృప్తిపరిచే 10 అంశాలివే! కాస్తా లౌక్యం నేర్చుకో బ్రో ! బిర్యానీ.. బంగారం.. ఐ ఫోన్స్.. న్యూ ఇయర్ రోజు మన వాళ్ళు ఏం చేశారంటే..! కాలానికి కామా లేదు...ప్రేమా లేదు ! లక్ష జీతం ఉన్నా సేవింగ్స్ సున్నా.. బెంగళూరులో ఎందుకిలా..!

# మానసిక ఒత్తిడి ఒకింత మంచిదే..!

స్ట్రెస్ మేనేజ్ మెంట్.. నేటి జీవన శైలిలో అందరూ నేర్చుకోవాల్సిన అంశం అయిపోయింది. ఇదొకు పట్టు సాధించాల్సిన సబ్జెక్టు అయిపోయింది. నేటి తరం వృత్తులు.. ఎదుర్కొంటున్న సమస్యలు.. మానసిక ఒత్తిడిని పెంచుతున్నాయని విశ్లేషిస్తూ ఉంటారు. అయితే ఇలాంటి మానసిక ఒత్తిడులు అనేవి ఒకింత మంచివే..అని కూడా మరికొన్ని విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఊరికి తిని తొంగొంటే.. మనిషికీ, గొడ్డుకీ తేడా లేదన్నట్టుగా.. ఏ మాత్రం ఒత్తిడి లేకపోయినా మనిషి జీవితానికి సార్థకం లేదని అంటున్నాయి ఈ విశ్లేషణలు.ఒత్తిడి అనేది అనేక వ్యాధులకు కారకం అవుతోంది. క్యాన్సర్ నుంచి జుట్టూడిపోవడం వరకూ అనేక అనారోగ్య ఇబ్బందులకు కారణం ఒత్తిడే అని సూత్రీకరించే వాళ్లు ఉన్నారు. అయితే తీవ్రమైన ఒత్తిడి వల్ల అలాంటి అనర్థాలు ఉన్నా.. కాస్తంత ఒత్తిడి ఉండటం వల్ల మాత్రం కొన్ని ప్రయోజనాలున్నాయి. అవేమిటంటే... ఒత్తడి అనేది విజయం వైపు తీసుకెళుతుంది అనేది నంబర్ వన్ పాయింట్. జీవితలక్ష్యాన్ని సాధించడంలో అయినా.. లేక చిన్న టాస్క్ ను కంప్లీట్ చేయడం లో అయినా.. కొంత ఒత్తిడి, టైమ్ బౌండ్ ఉండటం వల్ల మనిషి ఎక్కువగా శ్రమించే అవకాశాలుంటాయి. ఈ ఒత్తిడి మనిషిని ఎక్కువగా కష్టపడేలా చేస్తుంది. విజయం దిశగా నడిపిస్తుంది.అలాగే కొంత మానసిక ఒత్తిడిని ఎదుర్కోవడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తిని మెరుగు పరిచే కణాలు ఉత్పత్తి అవుతాయని వైద్య శాస్త్ర పరిశోధనల్లో తేలింది. ఒక మనిషి ఉద్యోగ లేదా వ్యాపార జీవితంలో ఒత్తిడిని ఎదుర్కొంటూ ఉంటే అతడితో ఇంట్లో వాళ్ల బంధం పెరుగుతుందనేది మరో అధ్యయనం చెబుతున్న మాట. మనిషి కష్టపడుతుండటం.. వల్ల ఇంట్లో వాళ్లకు అతడి మీద ప్రేమానురాగాలు పెరుగుతాయని ఇది కూడా ఒత్తిడి వల్ల కలిగే సానుకూల ఫలితమేనని ఈ అధ్యయనకర్తలు విశ్లేషిస్తున్నారు. స్ట్రెస్ ను ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో మనుషుల్లో చురుకుదనం పెరుగుతుందని... సమస్యల పరిష్కారానికి కొత్త శక్తి వస్తుందని.. చాకచక్యంగా వ్యవహరించే నేర్పు సమకూరుతుందని, ఒకవేళ మెంటల్ గా ఎలాంటి స్ట్రెస్ లేకపోతే.. మానసికంగా చాకచక్యంగా తీరును మనిషి మరిచిపోవచ్చు కూడా! కాబట్టి ఒత్తిడి ఒకింత మంచిదే అనుకోవాలి. అయితే మరీ ఎక్కువ స్ట్రెస్ ను మాత్రం నెత్తికెత్తుకోకూడదు సుమా!





# బ్రిస్క్ వాక్ తో బెనిఫిట్స్ ఎన్నో..!

నడక.. కాస్త వేగంగా. అది కూడా ఉదయం లేదా సాయంత్రం.. ప్రశాంతమైన వాతావరణం మధ్య.. ఇంతకు మించి శరీరానికి వేరే వ్యాయమం ఉండదు. బ్రిస్క్ వాక్ తో ఉండే బెనిఫిట్స్ అన్నీ ఇన్నీ కావు. వైద్యశాస్త్రం కూడా ధ్రువీకరించిన ప్రయోజనాలు ఇవి. నడకవల్ల కలిగే ప్రయోజనాలను పదే పదే చెప్పుకొన్న కూడా త్పులేదు. బ్రిస్క్ వాక్ తో అయితే ప్రయోజనాలు మరింత ఎక్కువ. ఇలా నడవడం వల్ల రక్తపోటు, రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయి తగ్గిపోతుంది. డయాబెటిస్, కొన్ని రకాల క్యాన్సర్లను అడ్డుకోవడంలోనూ బ్రిస్క్ వాక్ కీలకపాత్ర పోషిస్తుంది. అంతేకాదు.. రోజూ ఇలా నడవడం వల్ల కండర, ఎముక పుష్టిపెరుగుతుంది. అలాగే నడకతో ఒత్తిడి కూడా తగ్గుతుంది. ఈ రోజుల్లో ఒత్తిడి అనే విషయం ఎరగని వారు ఎవరూ ఉండరు. ఏదో ఒక సమస్య తాలూకు ఒత్తిడి ఎటువంటి వారికైనా తప్పదు. మరి వాకింగ్ తో ఆ సమస్యను కూడా నివారించుకోవచ్చు. ప్రతి రోజూ కొన్ని నిమిషాలు అయినా నడకను అలవాటు చేసుకోవాలి. దీని వల్ల కచ్చితంగా ప్రయోజనాలు ఉంటాయి. ూశ్రీంశీ =ఝుస – జిగ్ జాగ్ కెరీర్ పై యువత ఆసక్తి.. అసలు ఏంటి మ్యాటర్? ూఃజవతీఅంవఎవత్ నడకవల్ల శరీరానికి గొప్ప వ్యాయాయం లభిస్తుంది. దీని వల్ల అధిక కొవ్వు తగ్గిపోతుంది. నడుం చుట్టూరా టైర్లలా పెరిగిన కండ తగ్గుతుంది. చక్కటి శరీరాకృతి సొంతం అవుతుంది. మరి శరీరాకృతి ఇచ్చే ఆత్మవిశ్వాసం ఎలా ఉంటుందో వేరే చెప్పనక్కర్లేదు. అలాగే నడకవల్ల శృంగార భావనలు కూడా పెరుగుతాయని కొన్ని పరిశోధనలు చెబుతున్నాయి. ఉదయం వేళ నడవడం వల్ల శృంగార సంబంధిత హార్మోన్లు ఉత్తేజితం అవుతాయని ఈ అధ్యయనం వివరిస్తుంది. ఇన్ని బెనిఫిట్స్ ఉన్నాయి నడకతో.. నడవండి మరి!

# రామ్ చరణ్ 'పెద్ది' రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్..



## అనుమానాలు చాలానే!

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తోన్న లేటెస్ట్ సినిమా 'పెద్ది'పై భారీ అంచనాలు ఉన్నాయి. ఎప్పటి నుంచో వాయిదా పడుతూ వస్తోన్న ఈ చిత్రం జూన్ 04న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈవిషయాన్ని శుక్రవారం (మే 01) అధికారికంగా ప్రకటించారు మేకర్స్. అయితే..

పెద్ది' డేట్ అనౌన్స్ మెంట్ ఇలా వచ్చిందో లేదో, రకరకాల అనుమానాలు, చర్చలు ఇండస్ట్రీలో ఇన్‌స్టంట్‌గా వినిపిస్తున్నాయి. రామ్‌చరణ్ హీరోగా, జాన్వీ హీరోయిన్‌గా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కింది 'పెద్ది' మూవీ. ఈ సినిమా జూన్ 4న రిలీజ్ కానుంది. 'ఆల్రెడీ చెప్పినట్టు ఏప్రిల్ 30న రాలేకపోయినందుకు క్షమించండి, జూన్ 4న వస్తున్నందుకు ఆశీర్వదించండి' అంటూ డైరక్టర్ బుచ్చిబాబు సానా తన స్టైల్లో మూవీ రిలీజ్ డేట్ చెప్పేశారు. అయితే నిర్మాత వెంకట సతీష్ కిలారు మాట్లాడుతూ 'జూన్ 4న సినిమా రిలీజ్ చేస్తాం. జూన్ 3న అన్ని చోట్లా ప్రీమియర్లు ప్రదర్శిస్తాం' అని అన్నారు. తెలంగాణ ప్రీమియర్ షోలకు టిక్కెట్ రేట్లు పెంచుకోవాలంటే కచ్చితంగా ముందుగా అప్లై చేసుకోవాలి. మరి 'పెద్ది' విషయంలో అది జరిగే ఛాన్సులు ఇంకెక్కడివి? ఆల్రెడీ మే మొదలైపోయింది. జూన్ 3నే సినిమా ప్రీమియర్లు కావడంతో అప్లై చేసుకోవడానికి సమయం సరిపోదు. దీన్ని బట్టి 'పెద్ది' ప్రీమియర్లు రెగ్యులర్ రేట్లకే అందుబాటులోకి రానున్నాయా? అన్నది ఓ చర్చ.

సింగిల్ స్క్రీన్ థియేటర్ల పర్సంటేజీల విధానం మీద ఇప్పుడు గొడవ జరుగుతోంది. తమ చేతిలో ఉన్న మల్టిప్లెక్సుల్ని కూడా 'జెట్లీ'కి ఇవ్వలేదు సింగిల్ స్క్రీన్స్ వారు. ఈ విధానాన్ని తప్పు పట్టేశారు మైత్రీ మూవీస్ తరఫున శశిధర్. సత్య హీరోగా నటించిన 'జెట్లీ' విషయంలోనే తమ పంథా ఏంటో చెప్పిన సింగిల్ స్క్రీన్స్ వారు, జూన్ 3న 'పెద్ది' విషయంలో ఎలా వ్యవహరిస్తారు? పర్సంటేజీలు తమకు వద్దని డిక్లేర్ చేసిన వారిలో వృద్ధి సినిమాస్ వెంకట సతీష్ కిలారు కూడా ఉండటం గమనార్హం. అలాంటప్పుడు 'జెట్లీ' సీన్ 'పెద్ది' విషయంలోనూ రిపీట్ అవుతుందా? లేకుంటే అప్పటికల్లా నైజామ్‌లో థియేటర్ల సమస్య ఓ కొలిక్కి వచ్చేస్తుందా? పెద్దిగాడిని మర్చిపోవడం అంత తేలిక కాదు. అందరి మనస్సుల్లోనూ నిలిచిపోతాడు అంటూ 'పెద్ది' మూవీ గురించి చెబుతూ ఊరిస్తున్నారు డైరక్టర్ బుచ్చిబాబు సానా. ఈ సినిమాలో రామ్‌చరణ్ పెర్ఫార్మెన్స్ వేరే లెవల్.. రంగస్థలాన్ని మించి ఉంటుందని డిక్లేర్ చేసేశారు సుకుమార్. సినిమా అద్భుతం అంటూ తన మాటగా చెప్పేశారు సినిమాటోగ్రాఫర్ రత్నవేలు. వీరందరు చెప్పిన మాటలు విన్న చెర్రీ ఫ్యాన్స్ మాత్రం మా సినిమా జూన్ ఫస్ట్ వీక్‌లోనే వచ్చేస్తున్నందుకు మేం హ్యాపీ అని అంటున్నారు. హిందీలో భారీ రిలీజ్ ఉందని తెలిసి సో హ్యాపీ అంటున్నారు. అన్నట్టు పెద్ది మూవీని ఐదు భాషల్లో రిలీజ్ చేస్తున్నారు మేకర్స్.

# నేను మళ్లీ సినిమాలు చేయడానికి కారణం ఆ హీరోనే ..

### ఆసక్తికర విషయం చెప్పిన నటి లయ

ఒకప్పుడు స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగింది లయ. అయితే సినిమా కెరీర్ ఫుల్ స్పీడ్ గా ఉన్న సమయంలోనే పెళ్లి చేసుకుని ఇండస్ట్రీకి దూరమైంది. అయితే పిల్లలు పెరిగి పెద్ద కావడంతో ఇప్పుడు మళ్లీ సినిమాల్లోకి రీఎంట్రీ ఇచ్చింది.

తెలుగు సినీ ప్రేక్షకులకు హీరోయిన్ లయ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. సావిత్రి, సౌందర్య తర్వాత తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఫ్యామిలీ ఓరియంటెడ్ సినిమాల హీరోయిన్ గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందీ అందాల తార. తన సహజ నటనతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. తెలుగులో దాదాపు స్టార్ హీరోలందరితోనూ కలిసి నటించిన ఈ ముద్దుగుమ్మ పెళ్లి తర్వాత సినిమాలకు దూరమైంది. ఫ్యామిలీతో కలిసి విదేశాల్లో సెటిలైపోయింది. అయితే ఇప్పుడు పిల్లలు పెరిగి పెద్ద వారవ్వడంతో మళ్లీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. సెకెండ్ ఇన్నింగ్స్ లో వరుస అవకాశాలతో బిజీ అవుతోంది. నితిన్ నటించిన తమ్ముడు సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చిన లయ ఆ మధ్యన శివాజీతో కలిసి సంప్రదాయనీ సుప్పిని శుద్ధపూసని సినిమాలో లీడ్ రోల్ చేసింది. ఇప్పుడు ఆమె నటించిన మరో సినిమా వదల రిలీజ్ కు రెడీ అవుతోంది. ఇందులో ఆమె జగపతిబాబు భార్య పాత్రలో కనిపించనుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

గతంలో జగపతిబాబు, లయ పలు సూపర్ హిట్ సినిమాల్లో జోడీగా నటించారు. మనోహరం, నాలో ఉన్న ప్రేమ, హనుమాన్ జంక్షన్, శివరామరాజు తదితర చిత్రాల్లో హీరో, హీరోయిన్లుగా చేశారు. ఇప్పుడు వదల సినిమాలో మరోసారి కలిసి స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నారు. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా లయ హీరో జగపతిబాబు గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. తాను జగపతిబాబు ను చూసే సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇచ్చానని తెలిపింది. ' మీరు చేసే వర్సటైల్ పెర్ఫార్మెన్స్ నాకు ఎంతో ఇన్‌స్పిరేషన్. ప్రతి సినిమాకు కొత్త లుక్, కొత్త స్టైల్‌తో కనిపిస్తారు. ప్రతి పాత్రలో పూర్తిగా ఒదిగిపోతారు. పాత్రకు 100 శాతం న్యాయం చేస్తారు. మేము కూడా సినిమాల్లో నటించేటప్పుడు మిమ్మల్ని ఫాలో అవుతాం. హీరోయిన్లు సాధారణంగా లేడీ ఆర్టిస్టులను ఫాలో అవుతారు. కానీ నేను మాత్రం మిమ్మల్ని ఫాలో కావాలని అనుకుంటున్నాను. ఎందుకంటే మీలాగా ఏ పాత్రలోనైనా ఇట్టే జీవించగలగాలి. పాత్రలో పూర్తిగా మమేకం కావాలి. జగపతిబాబు గారి లాగా నా సెకండ్ ఇన్‌స్పిరేషన్ అవకాశం కావాలి' అని చెప్పుకొచ్చింది లయ. ప్రస్తుతం ఈ నటి కామెంట్స్ నెట్టింట వైరల్ గా మారాయి.

వదల సినిమా విషయానికి వస్తే.. అకెళ్ళ వి కృష్ణ ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు. కిషోర్ నాయుడు చిరుమామిళ్ళ, తమ్మారెడ్డి భరద్వాజ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మించారు.



# జైపూర్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జైత్రయాత్ర..

## రాజస్థాన్‌పై ఘనవిజయం

ఐపీఎల్ 2026లో భాగంగా జైపూర్ వేదికగా జరిగిన హై వోల్టేజ్ పోరులో ఢిల్లీ క్యాపిటల్స్ అద్భుత విజయాన్ని అందుకుంది. రాజస్థాన్ రాయల్స్ నిర్దేశించిన 226 పరుగుల భారీ లక్ష్యాన్ని ఢిల్లీ బ్యాటర్లు అలవోకగా ఛేదించి, జైపూర్ కోటలో రాయల్స్ గర్జనకు బ్రేక్ వేశారు.

ఐపీఎల్ 2026లో భాగంగా జైపూర్ వేదికగా జరిగిన హై-వోల్టేజ్ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ అద్భుత విజయం సాధించింది. రాజస్థాన్ రాయల్స్ నిర్దేశించిన 226 పరుగుల భారీ లక్ష్యాన్ని ఢిల్లీ బ్యాటర్లు మరో 5 బంతులు మిగిలి ఉండగానే ఛేదించారు. చివరి వరకు ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోరులో ఢిల్లీ 7 వికెట్ల తేడాతో విజయం సాధించి పాయింట్ల పట్టికలో తమ స్థానాన్ని మెరుగుపరుచుకుంది.టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న రాజస్థాన్ రాయల్స్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. స్టార్ ఓపెనర్లు యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ కేవలం 12 పరుగులకే వెనుదిరిగారు. అయితే, కెప్టెన్ రియాన్ పరాగ్ (90), ధ్రువ్ జురెల్ (42) కలిసి మూడో వికెట్‌కు 102 పరుగుల అద్భుత భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. చివర్లో డోనోవన్ ఫెరీరా 14 బంతుల్లోనే 47 పరుగులు చేసి విధ్వంసం సృష్టించడంతో రాజస్థాన్ 225 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఢిల్లీ బౌలర్లలో మిచెల్ స్టార్క్ 3 వికెట్లు తీసినప్పటికీ భారీగా పరుగులు సమర్పించుకున్నాడు.భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీకి ఓపెనర్లు పతుమ్ నిసాంక, కేఎల్ రాహుల్ అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చారు. నిసాంక కేవలం 23 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసి రాజస్థాన్ బౌలర్లను ఒక ఆటాడుకున్నాడు. అతను 33 బంతుల్లో 62 పరుగులు చేసి జడేజా బౌలింగ్‌లో అవుట్ అయినప్పటికీ, ఢిల్లీకి గట్టి పునాది పడింది. మరోవైపు కెప్టెన్ కేఎల్ రాహుల్ 40 బంతుల్లో 70 పరుగులు చేసి జట్టును విజయం అంచున నిలిపాడు.రాహుల్ అవుట్ అయిన తర్వాత రాజస్థాన్ తిరిగి పుంజుకుంటుందని భావించినా, నితీష్ రాణా (33), ట్రిస్టన్ స్టబ్స్ ఆ అవకాశం ఇవ్వలేదు. రాజస్థాన్ బౌలర్లలో తుషార్ దేశపాండే, జోఫ్రా ఆర్చర్ వికెట్లు తీసినా ఢిల్లీ పరుగుల వేగాన్ని అడ్డుకోలేకపోయారు. ముఖ్యంగా డెత్ ఓవర్లలో రాజస్థాన్ బౌలర్లు ధారాళంగా పరుగులు ఇవ్వడం ఆ జట్టుకు ప్రతికూలంగా మారింది. 19.1 ఓవర్లలోనే ఢిల్లీ 226 పరుగులు చేసి 7 వికెట్ల తేడాతో విజయాన్ని అందుకుంది.ఈ విజయం ఢిల్లీ క్యాపిటల్స్‌కు పెద్ద ఊరటనిచ్చింది. ఈ మ్యాచ్ గెలిస్తే అగ్రస్థానానికి వెళ్లాలనుకున్న రాజస్థాన్ ఆశలపై ఢిల్లీ నీళ్లు చల్లింది. ప్రస్తుతం రాజస్థాన్ 12 పాయింట్లతో 4వ స్థానంలోనే కొనసాగుతుండగా, ఢిల్లీ తన ఖాతాలో మరో 2 పాయింట్లు వేసుకుని ప్లేఆఫ్స్ రేసులో నిలిచింది. వరుస పరాజయాల తర్వాత అక్షర్ పటేల్ సేన చేసిన ఈ కమ్ బ్యాక్ ఐపీఎల్ ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంది.





# నేను కలలో కూడా ఊహించలేదు..

### వైభవ్ విధ్వంసం చూసి జడుసుకున్న కేఎల్ రాహుల్

ఋఆఎఔఋఔ ాబతీఋఋఆంఔఆ : ఐపీఎల్ 2026లో 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్ సంచలనం సృష్టిస్తోంది. అతని ఆటతీరు చూసి కేఎల్ రాహుల్ ఆశ్చర్యపోయాడు. యువ ఆటగాళ్లు టీ20 క్రికెట్‌ను కొత్త దిశగా తీసుకెళ్తున్నారు. వైభవ్ ఇప్పటివరకు ఈ సీజన్‌లో 400 పరుగులు చేయడమే కాకుండా, అత్యధికంగా 37 సిక్సర్లు బాది అందరి దృష్టిని ఆకర్షించాడు.ఐపీఎల్ 2026 సీజన్ అనేక సంచలనాలకు వేదికవుతోంది. ముఖ్యంగా రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడుతున్న 15 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ తన విధ్వంసకర బ్యాటింగ్‌తో ప్రపంచ క్రికెట్‌ను ఆశ్చర్యపరుస్తున్నాడు. ఈ బుడతడి ఆటతీరు చూసి టీమిండియా స్టార్ క్రికెటర్, ఢిల్లీ క్యాపిటల్స్ ఓపెనర్ కేఎల్ రాహుల్ సైతం షాక్ అయ్యారు. తాను కలలో కూడా ఊహించని అద్భుతమిది అంటూ సూర్యవంశీ టాలెంట్‌పై రాహుల్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరగబోయే 43వ మ్యాచ్‌కు ముందు కేఎల్ రాహుల్ స్టార్ స్పోర్ట్స్‌తో మాట్లాడారు. ఈ సందర్భంగా రాజస్థాన్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "వైభవ్ సూర్యవంశీ ప్రపంచ క్రికెట్‌లో విధ్వంసం సృష్టిస్తున్నాడు. కేవలం 15 ఏళ్ల వయసులో ఐపీఎల్‌లో రెండు సెంచరీలు బాదడం అనేది అసాధారణం. నేను ఆ వయసులో ఉన్నప్పుడు కనీసం ఇలాంటి వాటి గురించి కలలో కూడా ఊహించలేదు" అని రాహుల్ కొనియాడారు. వైభవ్ ఇప్పటివరకు ఈ సీజన్‌లో 400 పరుగులు చేయడమే కాకుండా, అత్యధికంగా 37 సిక్సర్లు బాది అందరి దృష్టిని ఆకర్షించాడు.

భారతదేశంలో పుట్టుకొస్తున్న యంగ్ టాలెంట్ గురించి రాహుల్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గతంలో మన దగ్గర సిక్సర్లు కొట్టే ప్లేయర్లు లేరని ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ బ్యాటింగ్ చూసి భయపడేవాళ్లమని, కానీ ఇప్పుడు ఐపీఎల్ వల్ల ఆ పరిస్థితి మారిపోయిందని ఆయన అన్నారు. వైభవ్ సూర్యవంశీతో పాటు చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఆడుతున్న ఆయుష్ మ్హాత్రే కూడా అద్భుతంగా రాణిస్తున్నాడని రాహుల్ పేర్కొన్నారు. ఈ కుర్రాళ్ళు భయం లేకుండా ఆడుతూ టీ20 క్రికెట్ ఆడే తీరునే మార్చేస్తున్నారని అభినందించారు.

తన వ్యక్తిగత లక్ష్యాల గురించి స్పందిస్తూ రాహుల్ ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నారు. తనకు వ్యక్తిగత రికార్డుల కంటే ట్రోఫీలు గెలవడమే ముఖ్యమని చెప్పారు. "నాకు పర్సనల్ మైల్‌స్టోన్స్ కంటే ఎంఎస్ ధోనీ గెలిచిన ఐదు ఐపీఎల్ ట్రోఫీల రికార్డును సమం చేయాలని ఉంది. క్రికెట్ అనేది ఒక టీమ్ గేమ్. సక్సెస్‌ఫుల్ టీమ్‌లో భాగం కావడమే నా లక్ష్యం" అని రాహుల్ స్పష్టం చేశారు. కేవలం రన్ మిషన్ లాగా మారడం కాకుండా, ఒక లీడర్‌గా తన జట్టుకు టైటిల్ అందించడమే తన డ్రీమ్ అని ఆయన చెప్పుకొచ్చారు.

